
# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

ఆదివారం 23, ఏప్రిల్ 2023 | 8 పేజీలు


## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



ముస్లీంలకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

8లో...



8లో...

## ఆనందోత్సాహాలతో రంజాన్

- ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- నిర్మల్‌లోని ఈద్గా వద్ద పెద్ద ఎత్తున ముస్లిం సోదరుల ప్రార్థనలు

**నిర్మల్ జిల్లా ప్రతినిది, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కేంద్రంలో ముస్లిం సోదరులు శనివారం రోజు రంజాన్ (ఈదుల్ ఫితర్) పండుగ వేడుకలను ఆనందోత్సాహా లతో జరుపుకున్నారు. నిర్మల్ పట్టణంలోని ఈద్గాం చౌరస్తాలో గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## 'ఎన్‌హెచ్ 63'తో సర్వం కోల్పోనున్న ప్రజలు

వివరాలు 2 లో..


- గతంలో ఎల్లంపల్లికి నేడు జాతీయ రహదారికి
- మిషన్ భగీరథ షాకుతో ఒక వైపే భూసేకరణ
- మరోసారి గూడును కోల్పోతున్న ఎల్లంపల్లి నిర్వాసితులు
- హాజీపూర్, లక్సెట్టపేట మండల వాసుల ఆందోళన
- ఎమ్మెల్యేకు, ఎంపీకి, ఎన్‌హెచ్‌ఐ అథారిటికి వినతి

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

ఇదివరకే ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వల్ల సర్వం కోల్పోయి నిర్వసితులైన ప్రజలు, మైవే పక్కన భూములు కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకున్నారు. మరోసారి జాతీయ రహదారి విస్తరణలో తమ గూడును కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఎఐ) ఇటీవల భూసేకరణ కోసం నోటిపికేషన్ విడుదల చేసింది.

## ఉష్ణమే కదా అని ఊరుకుంటే ప్రాణాలను హరిస్తుంది

2 లో..



- వేసవిలో విజృభించే వ్యాధులు, ఆరోగ్య సమస్యలు
- వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ మార్గాలు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

ఈ సంవత్సరం ఎండలు భగభగ మండుతున్నాయి బానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు ఉష్టమే కదా అని ఊరుకుంటే అనేక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. కాబట్టి వేసవిలో సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. సాధారణంగా ఎండాకాలం రాగానే కేవలం ఉష్ణాగ్రతలు బాగా పెరిగిపోయి ఇబ్బందులు తలెత్తుతాయని భావిస్తుంటాం.కానీ కేవలం వేడి పెరగడమే కాకుండా పలు రకాల వ్యాధులు, ఆరోగ్య సమస్యలు కూడా విజృంభిస్తుంటాయి.

## క్షేత్రస్థాయిలో.... భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయాలి

8లో...

-వచ్చేది బిజెపి రాజ్యమే
-కేంద్రమంత్రి పురుషోత్తం



**బెల్లంపల్లి, ప్రభాతవార్త**

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి పతనం తప్పదని వచ్చేది రాష్టంలో బిజేపి రాజ్యమేనని కేంద్ర ఫిషరీస్, పశుసంవర్ధక, పాడిపరిశ్రమల శాఖల మంత్రి పురుషోత్తం రూపాల అన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని బాలాజీ మినీ ఫంక్షన్‌హాల్‌లో అసెంబ్లీ నియోజవర్గ శక్తి కేంద్రాల ఇంచార్జీల సమా వేశా నికి కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసం గించారు.

# ఎన్‌హెచ్ 63తో సర్వం కోల్పోనున్న ప్రజలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** అప్పటినుండి న్యాం చేయాలంటూ బాధితులు సంబంధిత కార్యాలయాల చుట్టూ, తిరుగుతుండడంతో పాటు, అధికారులకు కేంద్ర, రాష్ట్ర, ప్రజాప్రతి నిధులకు వినతులు అందజేస్తున్నారు.

**--మంచిర్యాల నుండి ఆర్మూర్...**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు నాలుగు వరుసల జాతీయ రహదారుల నిర్మాణం కోసం ప్రణాళికను సిద్దం చేసి మార్చి 28వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసింది. జిల్లాలో 36 కిలోమిటర్ల మేర రోడ్డు విస్తరణ జరగనుంది, ఏ సర్వే నెంబర్లు ఎంత భూమి సేకరణ జరుగుతుందనే ప్రకటన చేస్తూ ఎన్‌హెచ్ఐ మ్యాపు విడుదల చేసింది. మిషన్ భగీరథ పైపులైన్ కారణంగా భూసేకరణ ప్రణాళిక మారినట్లు తెలుస్తుంది. ఆర్అండ్‌బి నిబంధన మేరకే జాతీయ రహదారికి 75ఫీట్ల దూరంలో ఇల్లు కట్టుకున్నప్పటికి పైపులైన్ వల్ల ప్రణాళికను మార్చడంతో ఒకవైపే 100 ఫీట్లు భూసేకరణ చేస్తుండడంతో ఇల్లన్ని పూర్తిగా కోల్పోవాల్సి వస్తుంది.



**--మూడుసార్లు మారినా జాతీయ రహదారి ప్రణాళిక...**

బడా రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసమే ప్రణాళికలు మార్చినట్లు ప్రజల్లో ఒక వాదన వినిపిస్తుంది. రియల్ వ్యాపారుల నుండి కోట్లలో ముడుపులు అందాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**--గోదావరి నది వెంబడి నిర్మించాలని డిమాండ్...**

ఎల్లంపల్లి జలాశయం కోసం గోదావరి వెంబడి ఇప్పటికే భూసేకరణ చేపట్టడంతో, భూమి ప్రభుత్వ ఆధీనంలోనే అందుబాటులో ఉంది. ప్రభుత్వానికి అదరపు భారం కూడా ఉండదు. దీంతో గూడెం నుంచి ముల్కల్ల వరకు పరిహారం చెల్లించాల్సి న అవసరం కూడా ఉండదు. మరోవైపు బైపాస్ చేయడం వల్ల ఆయా మండలాల్లో, నదిని



ఆనుకొని ఉన్న గ్రామాల అభివృద్ది వేగవంతం అవుతుందనే వాదన వినిపిస్తుంది.

**--ఇండ్లను కాపాడుకోవడానికి న్యాయపోరాటానికి సిద్దం...**

నాలుగు వరుసల రోడ్డు విస్తరణ కోసం ఎన్‌హెచ్ఐ నోటిపికేషన్ విడుదల చేసింది. నిర్వాసితులు కాబోయే బాదితులందరూ సంఘూంగా ఏర్పడి మా భూములు ఇచ్చేది లేదని న్యాయ పోరాటానికైనా సిద్దమేనని, వారు హెచ్చరిస్తున్నారు. రియల్ వ్యాపారుల కోట్లాది రూపాయల ముడుపులకు తలొగ్గి మ్యాప్‌ను మార్చడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు? గతంలో విడుదల చేసిన మ్యాప్‌ను రియల్ వ్యాపారుల కోసమే మార్చరని ఆరోపిస్తున్నారు.

## మంత్రి కొప్పుల చొరువతో ఆలయాలకు నిధుల మంజూరు

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మ,హనుమాన్ దేవాలయాలు నిధుల కొరతతో పనులు నిలిచిపోగా ఈ విషయాన్ని ఇటీవల స్థానిక సర్పంచ్ రామిల్ల లావణ్య సనీల్ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దృష్టికి తీసుకెళ్లారు.స్పందించిన మంత్రి టిటిడి దేవస్థానం చైర్మన్‌కు నిధుల మంజూరుకోసం రిప్రెజెంటేషన్ చేయగా ఒక్కొక్క ఆలయా నికి టిటిడి నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారు.ఆలయాల పునర్నిర్మాణంలో భాగంగా టిటిడి అధికారి చెగ్యాం గ్రామంలోని ఆలయాలను పరిశీలించనట్లు సర్పంచ్ రామిల్ల లావణ్య-సనీల్ తెలిపారు.ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు గ్రామ సర్పంచ్ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉష్ణమే కదా అని ఊరుకుంటే ప్రాణాలను హరిస్తుంది

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** ఈ సంవత్సరం ఎండలు భగభగ మండుతున్నాయి బానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు ఉష్టమే కదా అని ఊరుకుంటే అనేక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. కాబట్టి వేసవిలో సరైన జాగ్రత్తలు తీసుకోకుంటే ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఆస్తమా, ఊపిరిత్తిత్తుల సమస్యలు, చర్మ సమస్యలు, కలరా, విరేచనాలు, వడదెబ్బ, డిహైడ్రేషన్ వంటివి ఎక్కువగా దాడి చేస్తాయి. ఇక గుండెపోటు వంటి సమస్యలు కూడా ఎండాకాలంలో ఎక్కువ ప్రభావం చూపుతాయి. మరి వేసవి విజృంభించే వ్యాధులు, తలెత్తే ఆరోగ్య సమస్యలు, వాటి పట్ల తీసుకోవాల్సి న జాగ్రత్తలేమిటో తెలుసుకుందాం.

**--ఆస్తమాతో జాగ్రత్త...**

ఎండాకాలంలో ఆస్తమా మరింత ఎక్కువగా ప్రభావం చూపిస్తుంది. ముఖ్యంగా ఆస్తమాతో బాధపడుతున్న పిల్లలకు సమస్య తీవ్రతరం అవుతుంది. వేసవి కాలంలో గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉండడం వల్ల సూక్ష్మజీవులు, ఫంగస్ వంటివి ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. ఇక ఎండకాలంలో గాలిలో చేరే కాలుష్యం ఎక్కువ సేపు విస్తరిస్తూనే ఉంటుంది. ఈ కారణాలతో ఆస్తమా దాడి తీవ్రమయ్యే అవకాశం ఉంటుంది. అందువల్ల ఆస్తమా బాధితులు వేసవి కాలమంతా తమ వెంట ఆస్తమా ఉపశమన ఔషధాలు తప్పనిసరిగా ఉంచుకోవాలి. వీలైనంత వరకు కాలుష్యం, దుమ్ము ఎక్కువగా ఉండే ప్రదేశాలకు వెళ్లకపోవడం మంచిది.

**---విజృంభించే చర్మ సమస్యలు.....**


వేసివి కాలంఓల చర్మ సమస్యలు విజృంభించే అవకాశం ఎక్కువ. దీనికి రెండు కారణాలున్నాయి. వేడి నుంచి శరీరాన్ని రక్షంచడానికి అధికంగా చెమట విడుదల కావడం వంటివి ఒకటైతే..సూర్యరశ్మిలోని అతినీలలోహిత(యూవీ) కిరణాల కారణంగా చర్మంలోని కణాలు దెబ్బతినడం రెండో కారణం. చెమట అధికంగా విడుదల కావడం కారణంగా చర్మంపై తేమ ఎక్కువగా నిలిచి బ్యాక్టీరియా, ఫంగస్ విజృంభిస్తాయి. దీంతో ఇన్ఫెక్షన్లు వస్తాయి. ముందు నుంచి ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్నావారికి..అవి మరింతగా పెరుగుతాయి. ఇక యూవీ కిరణాల కారణంగా దెబ్బతిన్న చర్మకణాలు కేన్సర్ కణాలుగా మారే అకాశం ఉంటుంది. దాని వల్ల చర్మ కేన్సర్ తలెత్తుతుంది. ఇది చివరికి తీవ్ర అనారోగ్యానికి దారి తీసే అవకాశమూ ఉంది.

**-శోభి మచ్చలతో మరింత బాధ....**

టినియా వర్సి కలర్(శోభి మచ్చలు) సమస్య ఉన్నవారికి వేసవిలో ఈ బాధ మరింతగా పెరుగుతుంది. ఉష్ణోగ్రత పెరిగితే చర్మపై ఫంగస్ మరింత ప్రభావవంతంగా మారుతుంది. చర్మంపై మచ్చలు మరింత పెద్దగా అయ్యే అవకాశముంది. విపరీతంగా చెమట పడుతుంది. మచ్చలు ఉన్న చోట దురద, స్వల్పంగా మంట కూడా వస్తుంది. వైద్యులను సంప్రదించి మందులు వాడడం ద్వారా, తరచూ శుభ్రం చేసుకోవడం ద్వారా దీని నుంచి ఉపశమనం పొందవచ్చు.

**---చర్మం కమిలిపోవడం...**

ఎండాకాలంలో వేడి ఎక్కువగా ఉండంతో పాటు సూర్మరశ్మిలోని అతినీలలోహిత (అల్ట్రా వయోలెట్-యూవీ) కిరణాల తీవ్రత కూడా ఎక్కువగా ఉంటుంది. దానివల్ల క్కువ సేపు ఎండలో తిరిగితే చర్మం కమిలిపోతుంది. దీనినే సన్ బర్న్‌గా కూడా పేర్కొంటారు. దీనివల్ల చర్మం కందిపోయి, ఎర్రగా మారుతుంది. చిన్న చిన్న కురుపులు, పొక్కుల వంటివి ఏర్పడి మంటగా ఉంటుంది. ఎండలో చర్మం కమిలిపోకుండా ఉండేదుందకు ఎండ తగలకుండా వస్త్రాలు ధరించడం, సన్ స్క్రీన్ లోషన్లు రాసుకోవడం వల్ల ఫలితం ఉంటుంది.



**--ప్రాణాలు తీసే హైపర్ థర్మియా**

అధిక వేడి కారణంగా మన శరీర ఉష్ణోగ్రతలు బాగా పెరిగిపోయి పలు రాకల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. వాటన్నింటిని కలిపి హైపర్ థర్మియాగా చెబుతారు. ముఖ్యంగా చ్నిన పిల్లలు, పెద్ద వయసు వారు దీని బారినపడే అవకాశం ఎక్కువ సాధారణంగా మన శరీరంలోనే అంతర్గతంగా ఉష్ణాన్ని నియంత్రించే వ్యవస్థలు ఉన్నాయి. వడదెబ్బ తగడం, నీరసం, వికారం, వాంతులు, విరేచనాలు, తల తిరగడం, కండరాల్లో వణుకు, పట్టు సడలిపోవడం, మతి స్థిమితం కోల్పోవడం, శ్వాస వేగం, గుండె కొట్టుకేనే వేగం పెరిగిపోవడం, తలనొప్పి వంటివి నెలకొంటాయి. ఫ్యాక్టరీలు, గనుల వంటి చోట్ల బాగా వేడిగా ఉండే పరిస్థితుల్లో పనిచేసేవారు హైపర్ థర్మియా బారినపడే అవకాశం ఎక్కువ బాగా ఎండగా ఉన్న సమయంలో బయటకు వెళ్లకపోవడం మంచిది. తరచూ అవసరమైనంత నీరు తాగుతూ ఉండాలి.

**--కాక్సాకీ వైరస్ ఇన్ఫెక్షన్....**

వేసవికాలంలో ఎక్కువగా వ్యాపించే వైరస్ ఇది చేతులు, కాళ్లు, నోటి డిసీజ్‌గా పేర్కొనే ఈ ఇన్ఫెక్షన్ పదేళ్లలోపు పిల్లలకు ఎక్కువగా వస్తుంది. జ్వరంగా ఉండడం, గొంతు బొంగురుపోవడం, నోటిలో పుళ్లు, చేతులు, కాళ్లపై చిన్న కురుపులు ఏర్పడడం వంటివి దీని లక్షణాలు. దీని బారిన పడిన పిల్లలు ఏదైనా తినడానికి విముఖత చూపుతుంటారు. చాలా మంది పిల్లలు దీని బారిన పడుతున్నా.. ఏదో సాధారణ జ్వరంగా భావిస్తుండడం జరుగుతుంటుంది. ఒకరి నుంచి మరోకరికి సంక్రమించే ఈ ఇన్ఫెక్షన్‌ను నియంత్రించడానికి ప్రత్యేకించి ఔషధాలేమి లేవు. కొన్ని రకాల యాంటీ బయాటిక్‌లు వాడితే తగ్గిపోతుంది. ఎలాంటి చికిత్స తీసుకోకపోయినా..పరిశుభ్రత పాటిస్తే తరచూ నోరు, కాళ్లు, చేతులు శుభ్రం చేసుకుంటే పది-పన్నెండు రోజుల్లోనే ఈ ఇన్ఫెక్షన్ తగ్గిపోతుంది.

**--వేసవిలో వేడి జలుబు...**

శీతాకాలంలో లాగానే వేసవి కాలంలోనూ తీవ్రమైన జలుబు చేసే అవకాశం ఉంటుంది. వేసవిలో రైనో, కరోనా, పారా ఇన్ ఫ్లూయెంజా రకాలతో పాటు ఎంటెరో వైరస్‌లు సంక్రమిస్తాయి. చలికాలంలో సంక్రమించే వైరస్‌ల కన్నా ఇవి మరింత ప్రభావంతంగా ఉంటాయి.తలనొప్పి కూడా ఉంటుంది. ముఖ్యంగా వేసవిలో చల్లదనం కోసం స్విమ్మింగ్ పూల్స్‌కు వెళ్లడం, ఏసీలను వినియోగించడం వంటి కారణాలతో వేడి జలుబు వైరస్ విస్తరించే అవకాశాలు ఎక్కువ అందువల్ల సరైన పరిశుభ్రత పాటించడం మంచింది.

**--ఈతగాళ్లకు చెవి వ్యాధులు..**

చెవులలో ఎక్కువగా నీరు నిలిచి, ఇన్ఫెక్షన్ రావడమే స్విమ్మర్స్ ఇయర్ డిసీజ్‌గా పిలుస్తారు. దీని వైద్యపరమైన పేరు 'ఒటిటిస్ ఎక్స్ టెర్నా' ఎక్కువ సమయం స్విమ్మింగ్ చేసేవారికి, షవర్ బాత్ చేసేవారికి ఇది వచ్చే అవకాశం ఎక్కువ ఎండాకలంలో చాలా మంది స్విమ్మింగ్ పూల్స్‌కు వెళుతుంటారు. తరచూ స్నానం చేస్తుంటారు. స్విమ్మింగ్ చేసేటప్పుడు, స్నానం చేసేటప్పుడు దూదిని వినియోగించడం వల్ల పెద్దగా ప్రయోజనమేమీ ఉండదు. పైగా దూదిని ఎక్కువ సేపు ఉంచడం వల్ల చెవిలో తడి ఎక్కువ సేపు ఉండి బ్యాక్టీరియా, ఫంగస్‌ల పెరుగుదలకు దారితీస్తుంది. ఈత, స్నానం చేసిన తర్వాత కాటన్ టవల్, ఇయర్ బడ్స్‌తో చెవి లోపలి భాగాన్ని సున్నితంగా శభ్రం చేసుకుంటే సరిపోతుంది.

**--మూత్రానాళ వ్యాధులు..కిడ్నిలో రాళ్లు...**

వేసవి కాలంలో మూత్ర నాళ(యూరినరీ ట్రాక్ట్) ఇన్ఫెక్షన్లు సోకే అవకాశం ఎక్కువ అంతేకాదు కిడ్నీల్లో రాళ్లు ఏర్పడేందుకు వేసవి పరిస్థితులు కారణమవుతాయి. ముఖ్యంగా మహిళల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా వస్తుంది. వేసవిలో శరీరానికి నీటి అవసరం పెరగడం, శరీరం ఉష్ణోగ్రతను నియంత్రణలో ఉంచుకోవడం కోసం చెమటను ఎక్కువగా స్రవించడంతో శరీరంలో డీహైడ్రెషన్ పరిస్థితి వస్తుంది. దీంతో మూత్రపిండాల్లో వడపోత సరిగా జరుగక రాళ్లు ఏర్పడతాయి. దీంతో మూత్రనాళ ఇన్ఫెక్షన్లూ వస్తాయి. అందువల్ల వేసవిలో దాహం వేసినా, వేయకపోయినా తరచూ నీళ్లు తాగుతుండడం మంచిది.

**--గుండెపోటు వచ్చేందుకు కూడా అవకాశం ఉంది...**

మన శరీర ఉష్ణోగ్రత 100 డిగ్రీల ఫారన్ హీట్ కన్నా పెరిగితే.. గుండె కొట్టుకేనే వేగం పెరిగి, రక్తనాళాల్లో ప్రవాహం ఎక్కువవుతుంది. తద్వారా రక్తనాళాల్లో ఒత్తిడి పెరిగి చిట్లిపోయే ప్రమాదమూ ఉంటుంది. ఈ పరిస్థితి గుండెపోటుకు దారితీసే అవకాశముంది. ఇక రక్తపోటు పెరగడం వల్ల మొదడులోనూ రక్త నాళాలు చిట్లిపోయి బ్రెయిన్ హెమరేజ్ పరిస్థితి ఏర్పడుతుంది. దీనివల్ల కోమాలోకి వెళ్లిపోతారు. మరణం సంభవంచే ప్రమాదమూ ఉంటుంది.

**--ఆహరం విషతుల్యం ఇవ్వడానికి అవకాశం ఉంది..**

వేసవి కాలంలో బ్యాక్టీరియా, ఫంగస్‌లు వేగంగా అభివృద్ధి చెందుతాయి. అందువల్ల ఆహారమేదైనా తక్కువ సమయంలోనే కలుషితం అవుతుంది. అలా కలుషితమైన ఆహారాన్ని తింటే పలు రకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా పిల్లలు, వయోవృద్ధుల్లో ఈ ఫడ్ పాయిజనింగ్ ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. డయేరియా, కలరా వంటివి తలెత్తుతాయి. అందువల్ల వేసవి కాలంలో నిల్వ ఉంచిన ఆహారాన్ని తీసుకోకపోవడం ఉత్తమం ఎప్పటికప్పుడు వండుకోవడం, లేదా మైక్రోవేవ్ చేసుకోడం బెటర్ ఫ్రీజ్‌లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాల్లో కూడా బయటకు తీశాక గంటలోపే బ్యాక్టీరియా, ఫంగస్ బాగా పెరిగిపోయే అవకాశం ఉంటుంది.

**---పెద్ద వయసు వారు, పిల్లలు మరింత జాగ్రత్త....**

తీవ్రమైన వేసవి ఉష్ణోగ్రతలు, వడగాలుల కారణంగా పెద్ద వయసు వారు, చిన్న పిల్లలో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఎక్కువ. ముఖ్యంగా కాలుష్యం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వడగాలుల వంటివి వీస్తే ఆస్తమా దాడి చేసే అవకాశం ఉంటుంది. ఇక పెద్ద వయసు వారిలో డీహైడ్రేషన్ కారణంగా కిడ్నీలు, కాలేయ సమస్యలు తలెత్తుతాయి. కీళ్ల నొప్పులు కూడా ఎక్కువవుతాయి. అంతేకాదు రక్తపోటు పెరగడం వంటి సమస్యలు ఉంటాయి. ఇక రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లలో పలు రకాల వ్యాధులు, జబ్బులు విజృంభించే అవకాశం ఉంటుంది.

**---వేసవి కాలంలో ఈ జాగ్రత్తలు తప్పనిపసరి...**

వీలైనంత వరకు ఎండగా ఉన్నప్పుడు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండడం మంచిది. తేలికైనా, వదులుగా ఉన్న లేత రంగుల వస్త్రాలు ధరించాలి. ఆరు బయట, ఎండలో ఎక్కువగా శ్రమతో కూడిన పనులు చేయకుండా ఉంటే మంచిది. రోజులో అప్పుడప్పుడు విశ్రాంతి తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుంది. వేసవిలో మండుటెండలో తిరగకపోవడమే మంచిది అని డాక్టర్లు సెలవిస్తున్నారు.

# బీజేపీ అధికారంలోకి రావడానికి దళితమోర్చా కీలకంగా పనిచేయాలి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



భారతీయ జనతాపార్టీ అధికారంలోకి రావడానికి దళితమోర్చా క్రియాశీలకంగా పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులురాలు డాక్టర్ పడకంటి రమాదేవి అన్నారు. శనివారం రోజు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బీజేపీ దళిత జిల్లా పదాధికారుల సమావేశంను దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర దళితమోర్చా రాష్ట్ర ప్రచార కమిటి కన్వీనర్ దేవెందర్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ పడకంటి రమాదేవిలు హాజరై మాట్లాడారు. పార్టీ దళిత మోర్చా క్రియాశీలకంగా పనిచేయాలని, దళితులను ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఇచ్చిన హామీలను మరిచి దళితులపై వివక్ష చూపుతున్నారన్నారు. కేవలం అధికారంలో ఉన్న బీజేపీ నరేంద్రమోడీ ప్రభుత్వం ద్వారానే దళితులకు న్యాయం జరుగుతుందని, అంబేద్కర్ ఆశయాలను తీసుకుపోయేది కేవలం భారతీయ జనతాపార్టీయేనని అన్నారు. కేంద్రప్రభుత్వ పథకాలు ప్రతీ ఇంటింటికి చేరేవిధంగా దళితమోర్చా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. అంబేద్కర్‌ను చిరకాలంగా, పంచతీర్థాల పేరుతో అభివృద్ధి చేసి ప్రజలకు తెలిసేవిధంగా చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి కంకణబద్దులై రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉంగరాజల రాజు, ఎంపెల్లి నవీన్, బరుకుంట నరేంధర్, గంగాధర్, మారుతి, తుమ్మల శ్రీహరి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణీకులతో కండక్టర్‌లు మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



బస్సులో ప్రయాణీకులతో మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని, బస్సులో ఎక్కే సమయంలో నమస్కారం సార్ అని బస్‌లోకి అనుమతించాలని ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ జానీరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కండక్టర్లకు శిక్షణ తరగతులు నడుస్తున్న దృష్ట్యా శనివారం రోజు నిర్మల్ ఆర్టీసీ కండక్టర్లకు శిక్షణ శిభిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ రీజినల్ మేనేజర్ జానీరెడ్డి మాట్లాడుతూ ప్రయాణీకుడు పదే పదే మన బస్సులోనే వచ్చేటట్లు ప్రవర్తించాలని ఆయన సూచించారు. సంస్థను అభివృద్ధి పథంలో నడపాలని, కండక్టర్, డ్రైవర్లే సంస్థకు వెన్నుముఖ అని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయన ఉద్యోగులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎన్.సాయన్న, సహాయ మేనేజర్లు ఐ.రాజశేఖర్, శ్రీకర్, కండక్టర్లు పాల్గొన్నారు.

# బీసీలకు తెలంగాణ రాష్ట్రస్థాయిలో కార్పోరేషన్ చైర్మెన్ పదవి ఇవ్వాలి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



బీసీ నాయకులకు తెలంగాణ రాష్ట్రస్థాయిలో ఉన్న కార్పోరేషన్ చైర్మెన్ పదవిని ఇవ్వాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2014లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన తర్వాత ఇటు 2016లో నిర్మల్ జిల్లా ఏర్పాటుచేసిన తర్వాత జిల్లాలో ఉన్న ఏఒక్క బీసీ నాయకుడికి రాష్ట్రస్థాయిలో ఉన్న కార్పోరేషన్ చైర్మెన్ పదవిని తెలంగాణ ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు. ఇప్పటికే పక్క జిల్లాల్లో ఉన్న వ్యక్తులకు రాష్ట్రస్థాయి కార్పోరేషన్ చైర్మెన్ పదవులు ఇచ్చారన్నారని, నిర్మల్ జిల్లాకు ఇవ్వలేదని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో జిల్లా బీసీ నాయకులకు కార్పోరేషన్ పదవులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో మొత్తంలోనే బీసీ ప్రజలకు అత్యధికంగా ఉన్న జిల్లాగా నిర్మల్ జిల్లా ముందు ఉందని అయినప్పటికీ బీసీ నాయకులకు కార్పోరేషన్ పదవులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో జిల్లా కో కన్వీనర్లు కత్రోజు అశోక్‌చారి, కొట్టూరి కిషన్, గౌరవ సలహాదారులు ఖమ్మం నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# కుల,మతాలకు ప్రతీక రంజాన్ పండుగ

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా కేంద్రంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలను శనివారం రోజు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన నిర్మల్ జిల్లా కో ఆర్డినేటర్ సయ్యద్ హైదర్ ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులను కలుసుకుని ఆలింగనం చేసుకుని ఈద్‌ముబారక్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నాపెద్ద అన్న తేడా లేకుండా ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకుంటారన్నారు. పట్టణంలో ఎటుచూసిన రంజాన్ పండుగ సందడి కనిపించిందన్నారు. పట్టణంలోని ఈద్గా ప్రాంతంకు ముస్లిం సోదరులు ఉదయ చేరుకుని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం రంజాన్ పండుగ విశిష్టతను ముస్లిం మత గురువులు ముస్లిం సోదరులకు తెలిపారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్షను చేపట్టి రంజాన్




పండుగ రోజున ముగిశాయి. ముస్లిం సోదరులు ప్రత్యేక వస్త్రాధరణలతో సందడి చేశారు. అలాగే హిందు బంధువులు కూడా వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

*సారంగాపూర్, ప్రభాతవార్త :*

మండలంతోపాటు వివిధ గ్రామాలలో రంజాన్ పర్వదినాన్ని శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోనఇ ఈద్గా ప్రాంగణంలో ముస్లిం సోదరులు ఆనందోత్సాహాలతో పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. రంజాన్ పండుగ ప్రాముఖ్యత గురించి మత పెద్దలు తెలిపారు. సాంప్రదాయ దుస్తువులతో ముస్లిం సోదరులు అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భగా ఈద్గా మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. హిందు బంధువులు వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుజాత నర్సారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ రాజ్ మహమ్మద్, మాజీ కో ఆప్షన్ మెంబర్ హైమద్, నహీం, ఫహీమ్, రిజాజ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నిర్మల్ వార్త



## భారతీయ జనతాపార్టీలో చేరిన జాం యువకులు

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



కేంద్రంలో జాం గ్రామానికి చెందిన యువకులు టీఆర్ఎస్ పార్టీ నుంచి బయటికి వచ్చి శనివారం బీజేపీ మండల అధ్యక్షులు కరిపె విలాస్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు హాజరు కాగా పార్టీలో చేరిన యువకులకు పార్టీ కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు యువకులు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామ్ శంకర్‌రెడ్డి, వీరయ్య, చంద్రప్రకాష్‌గౌడ్, బిజెపి మండల కార్యవర్గ సభ్యులు వెలిశాలి తిరుమలచారి, గుంటుకు నవీన్, ప్రభాకర్ రెడ్డి, సంతోష్ మండల నాయకులు పాల్గొన్నారు.

## వివోఏల సమ్మెకు ఎంపీటీసీ మద్దతు

*ముధోల్, ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన ముధోల్‌లోని మండల పరిషత్ కార్యాలయం ముందు వివోఏల నిరవధిక సమ్మె కొనసాగుతుంది. ఈ సందర్భంగా శనివారం నిరవధిక సమ్మెకు ఎంపిటిసి దేవోజి భూమేష్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వాలని, పీఆర్సీ అమలు చేయాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రమాదభీమా 20 లక్షలు చెల్లించాలని, ఆరోగ్యభీమా 10 లక్షలు కల్పించాలని, అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వివోఏలు పాల్గొన్నారు.

## కవితలు పంపుటకు నేడే చివరి అవకాశం

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

సమదర్శిని తెలుగు సాహిత్య పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కథా సాహిత్యం ఐఎస్‌బిఎన్ పుస్తక ప్రచురణ కోసం నిర్మల్ జిల్లాకు చెందిన రచయితలు వారి కథలు పంపుటకు ఆదివారం రోజు చివరి అవకాశం ఉంటుందని అధ్యాపకులు, సంపాదకులు డాక్టర్ ఎల్మల రంజిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెందిన రచయితలు ఈనెల 23 ఆదివారం రోజు కథలకు సంబంధించిన జిరాక్స్ ప్రతులను, ఫోటోలను తమకు పంపాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు డాక్టర్ ఎల్మల రంజిత్ కుమార్ సెల్ నెంబర్ 9849808757కు సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఘనంగా ఈద్ ఉల్ ఫీతర్

**- శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు**

*పెంబి, ప్రభాతవార్త :*

రంజాన్ పర్వదినం సందర్భంగా మండల కేంద్రంలోని ఈద్గాలో ముస్లిం మైనార్టీలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికొకరు సోదరభావంతో రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల బీఆర్ఎస్ నాయకులు ఈద్గా వద్ద ప్రార్థనల అనంతరం స్థానిక ముస్లిం సోదరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మెన్ పుప్పాల శంకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సల్ల నరేంధర్‌రెడ్డి, వైస్ ఎంపిపి గంగారెడ్డి, మాజీ ఎంపిటిసి ఆరె రాజేంధర్, నాయకులు సొన్న రాజేంధర్, అబ్దుల్ మతిన్, ఇస్మాయిల్, అబ్జల్ ఖాన్, పాషా, సోహెల్, మండల ముస్లింలు పాల్గొన్నారు.

# మా భూమిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కబ్జా చేశారు

**-న్యాయం చేయలంటూ వాటర్ ట్యాంక్ ఎక్కి బాధిత కుటుంబం ఆందోళన**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



తమ భూమిని కబ్జా చేసి అడిగితే చంపుతామని బెదిరిస్తున్న బీఆర్ఎస్ పార్టీ లీడర్ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఓ కుటుంబం బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి దగ్గరలో ఉన్న వాటర్ ట్యాంక్ఎక్కి శనివారం ఆందోళన చేసింది. బాధితులు డోలి సుకుమార్, డోలి శుష్మ, సాయితేజల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బెల్లంపల్లి పట్టణంలోని రాంనగర్‌లో సర్వే నెంబర్ 170 పిపిలో తాతల, తండ్రుల కాలం నుంచి తమ ఆధీనంలో ఉన్న ఐదు ఎకరాల భూమిని బీఆర్ఎస్ పార్టీ లీడర్లు తడక రవి, ఆవుల కొమురయ్యలు కబ్జా చేసి ఇతరులకు ప్లాట్లుగా చేసి లక్షలాది రూపాయలకు అమ్ముకుంటున్నారని వారు ఆరోపించారు. మా భూమిని ఎందుకు అమ్ముతున్నారు అని అడిగితే దిక్కున్న చోట చెప్పుకోండి మాకు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అండదండలు ఉన్నాయి. అడ్డువస్తే చంపేస్తాం అంటూ తమను వారు బెదిరింపులకు గురి చేస్తున్నారని బాధితులు పేర్కొన్నారు. ఈ సమయంలో వాటర్ ట్యాంక్ పైన ఉన్న తేనె తీగల గుంపు ఆందోళనకారుల పై దాడిచేసింది. విషయం తెలుసుకున్న బెల్లంపల్లి వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ టి.శంకరయ్య, రూరల్ సిఐ రాజ్‌కుమార్, టూటౌన్ ఎస్సై ఆంజనేయులు సిబ్బంది ప్రభాస్, అంజన్నలు అక్కడికి చేరుకున్నారు. వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి బాధితులకు నచ్చజెప్పి వారిని కిందకు తీసుకువచ్చారు. ఇంతలో తేనె తీగలు దాడిచేయడంతో వారిని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆవుల కొమురయ్య, తడక రవిల మూలంగా తమకు ప్రాణహాని ఉందని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ భూమి తమకు ఇప్పించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

# బెల్లంపల్లిలో పవిత్ర రంజాన్ పర్వదిన వేడుకలు

**-బెల్లంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు నాతరీ స్వామి**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



పవిత్ర రంజాన్ పర్వదిన వేడుకలు శనివారం రోజున ముస్లింలు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ఉత్సాహంగా అశోక్ నగర్ ఈద్గా మజిద్ వద్ద ప్రపంచ శాంతి కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనలు ముగిసిన వెంటనే ఒకరికి ఒకరు పండుగ శుభాంకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో బెల్లంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఆనతరీ స్వామి ఈద్గా మజీద్ చేరుకుని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా నాతరీ స్వామి ముస్లీం పెద్ద గురువుల వద్ద ఆశీస్సులు తీసుకుని ఈద్గా మజీదన వద్ద మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉస్మాన్, హనీఫ్, గౌస్, ఖలీల్, బండి లక్ష్మణ్, సుభాష్, వెంకట్ యాదవ్, నర్సయ్య, సమ్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమరులైన ఆర్మీజవాన్‌లకు నివాళులు అర్పించడం, 25కుటుంబాలకు హైజినిక్ కిట్ల పంపిణీ

మంచిర్యాల, ప్రభాతవార్త



గురువారం రోజున జమ్మూ కశ్మీర్‌లోని పూంఛ్‌లో ఇండియన్ ఆర్మీ ట్రక్కుపై ఉగ్రవాదులు దాడి చేసిన ఘటనలో అమరులైన ఐదుగురు ఆర్మీ జవాన్‌లకు శనివారం రోజు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా చైర్మన్, కమిటి సభ్యులు అమరులైన ఐదుగురు ఆర్మీ జవాన్‌లకు నివాళులు అర్పించారు. ఆ తదనంతరం మంచిర్యాల జిల్లా వేంపల్లి ఇటుకల బట్టిలో కూలీ పని చేసుకుంటున్న 25కుటుంబాలకు మైజినిక్ కిట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్య రీత్యా కరోన వ్యాధి నియంత్రణకు సంబంధించి ప్రతి ఒక్కరు మాస్క్‌లు ధరించి స్వీయ నియంత్రణ పాటించాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, జిల్లా వైస్ చైర్మన్ చందూరి మహేందర్, కోశాధికారి పడాల రవిందర్, జిల్లా కమిటి సభ్యులు వి.మధుసూదన్ రెడ్డి, కె.సత్యపాల్ రెడ్డి నాగేందర్ పాల్గొన్నారు.

# మతసామరస్యానికి రంజాన్ ప్రతీకగా నిలుస్తుంది

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త




మతసామరస్యానికి రంజాన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అదేవిదంగా ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం తాము నిరంతరం కృషిచేస్తామని జడ్పీ చైర్మన్ పుట్ట మదు అన్నారు. శనివారం రంజాన్ పండుగ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని కూచ్‌రాజ్‌పల్లి వద్ద ఉన్న ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రార్థన అనంతరం ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి నుండి ఈనాటి తాను ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం కృషిచేస్తున్నానని నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ వర్గాల సమస య్యల పరిష్కారంతో పాటు వారికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటున్నానని ఆయన అన్నారు. అనేక సంవత్సరాల నుండి ఉస్మాన్‌పుర వాసులు అనేక సమస్యలతో ఉండగా నేడు వారు సంతోషంగా ఉంటున్నారని అన్నారు. తాము ఏనాడు ఓట్ల కోసం సీట్ల కోసం అట్టడుగు వర్గాల వారిని వాడుకోలేదన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర దీక్షలు చేస్తారని ఆయన కొనియాడారు. రంజాన్ పండుగ రోజు అన్ని మతాల వారు ముస్లింలను కలిసి శుభాకాంక్షలు తెలుపుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగ దాతృత్వానికి ప్రతీక

గోదావరిఖని, ప్రభాతవార్త.

రంజాన్ పండుగ దాతృత్వానికి, సామరస్యానికి, సుహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు ప్రతీక అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. శనివారం గోదావరిఖని శారదానగర్ అహ్లె హదిస్ ఈద్గాలో, ఫోర్ ఇంక్లయిన్ ఈద్గా వద్ద, రామగుండంలో జరిగిన రంజాన్ వేడుకల్లో ఆయన పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ముస్లిం సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

మంచిర్యాల వార్త



## ఆర్కే 1ఎ గనిని సందర్శించిన నూతన జియం

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



నూతన జనరల్ మేనేజర్ మోహన్‌రెడ్డి శనివారం రోజు ఆర్కే 1ఎ గనిని సందర్శించిన సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కింగ్ యూనియన్, ఏఐటియూసి ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ సురమళ్ళ వినయ్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గోవిందుల రమేష్, ఫిట్ వైస్ ప్రెసిడెంట్ గాజుల రాయమల్లు, ఫిట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దాసరి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పవిత్ర రంజాన్ పర్వదినాన్ని ముస్లింలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద రంజాన్ ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మాజీ చైర్మన్ చిరుమల్ల రాకేష్, బిఆర్ఎస్ నాయకులు బండారి శ్రీనివాస్, కౌన్సెలర్‌లు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి నియోజక వర్గంలో 150 మందికి సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 63,97,600 రూపాయల విలువజేసే చెక్కులను పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ పథకం ఓ వరమని అన్నారు. గత ప్రభుత్వాలు ఇటువంటి పథకాలను ప్రవేశ పెట్టలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, జడ్పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్ పర్సన్‌లు, పిఎసిఎస్ చైర్మన్‌లు, ఎఎంసి చైర్మన్‌లు, డైరెక్టర్లు, పట్టణాధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కౌన్సెలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కో ఆప్షన్‌లు, ఉప సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులున్నారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**-సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లీం సోదరులు**

**- శుభాకాంక్షలు తెలిపిన జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు**

కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :

ముస్లీంల పవిత్ర రంజాన్ పండుగ వేడుకలను శనివారం కాగజ్‌నగర్ మండలంలో భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. నెల రోజుల పాటు చేపట్టిన ఉపవాస దీక్షల అనంతరం ఈద్-ఉల్-ఫితర్‌గా పిలువబడే రంజాన్ పండుగ సందర్భంగా ఉదయం ముస్లీం సోదరులు కొత్త వస్త్రాలు ధరించి ఈద్గాలకు చేరుకుని సామూహిక ప్రార్థనలు చేశారు. అనంతరం అలైబలై తీసుకొని ఒకరికొకరు రంజాన్ శుభాంక్షలు తెలుపుకున్నారు. కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ కోయవాగు గ్రామంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్ ఖాన్‌లతో పాటు ముస్లీం మత పెద్దలకు,ముస్లీం సోదరులకు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట చింతగూడ గ్రామ సర్పంచ్ ఆత్రం సంజీవ్, మాజీ ఎంపీటీసీ నికూరె నాగేందర్,బీఆర్ఎస్ నాయకులు కలీం,విలాస్, రాజు, తదితరులు ఉన్నారు.





## కుక్కల దాడిలో చుక్కల దుప్పికి గాయాలు

**- వైద్యం అందించిన అటవీ అధికారులు**

పెంబి, ప్రభాతవార్త :



పెంబి మండల కేంద్రంలోని కొత్తగూడెం అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం ఓ చుక్కల దుప్పిని కుక్కలు తరుముతూ గాయపర్చగా గమనించిన స్థానిక కొత్తగూడెం వాసులు కుక్కలను తరిమి చుక్కల దుప్పిని రక్షించి సెక్షన్ అధికారి శ్రీనివాస్‌కు అప్పగించారు. దుప్పికి స్వల్ప గాయాలు అవడంతో వైద్యం అందించి అడవిలో వదిలిపెట్టినట్లు సెక్షన్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. వారివెంట దేశ రాజు నారాయణ, బీట్ అధికారి ఆశిష్, కొత్తగూడెం వాసులు ఉన్నారు.

## యూత్ లీడర్ నలగంటి నవీన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

**-మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



యూత్ లీడర్ నలగంటి నవీన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. నవీన్ జన్మదిన వేడుకలను శనివారం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ హాజరై ప్రజలకు అన్నదానం చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడారు. పలువురు యూత్ నాయకులు కూడా నవీన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అంతకు ముందు కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## భారత రాష్ట్ర సమితి పార్టీలో దళిత నాయకునికి అవమానం

ఎలిగేడు,ప్రభాతవార్త :

భారత రాష్ట్ర సమితి పార్టీలో అగ్రవర్ణాల పెత్తనమే నడుస్తుందని దళితులు అంటే చిన్న చూపు చూస్తూ అవమానాలకు గురిచేస్తున్నారని జూలపల్లి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చాతల్లా కాంతయ్య ఆరోపించారు. శుక్రవారం కుమ్మరి కుంట గ్రామంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కుట్రపూరితంగా కొంతమంది నన్ను అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా కాంతయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ మండల అధ్యక్షుడి ఫోటో లేకుండా ప్లెక్సీ ఏర్పాటు చేయడం ఆత్మీయ సమ్మేళనానికి అహ్వానం ఇవ్వకపోవడం అంటే దళితుడిని కాబట్టే పార్టీలో కొంతమంది పెత్తనం చేలాయిస్తూ నన్ను అవమానించే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

ముధోల్, ప్రభాతవార్త :



తానూర్ మండలం హిప్నెల్లి గ్రామంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. పంచశీల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళి తుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. అంబే ద్కర్ అందరి వాడని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు గోవిందరావు పటేల్, శ్యామ్‌రావు పటేల్, చంద్రె శివరాం, భీం ఆర్మీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అవినాష్, అభిషేక్, సచిన్, అంబేద్కర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి మానసిక దివ్యాంగులకు అన్నదానం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని స్ఫూర్తి మానసిక దివ్యాంగులకు శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి వెల్లంపల్లి శ్రీనివాస రావు మాతృమూర్తి స్వర్గస్తులైన కీర్తిశేషులు వెల్లంపల్లి రమాదేవి సంవత్సరీకంను పురస్కరించుకొని స్ఫూర్తి దివ్యాంగుల పాఠశాలలో అన్నదాన కార్యక్రమం, పండ్లు పంపిణీ చేశారు. ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. పనట్టణ ప్రజలు తమ ఇళ్లల్లో బర్త్‌డేలు, పెళ్లి రోజులను ఆడంబరాలకు పోకుండా ఇలాంటి వారి మధ్య జరుపుకొని, వారి సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పర్ష సమ్మయ్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె సదానందం, సంధ్య తదితరులున్నారు.

## గురుస్వామి దండె రవీందర్‌కు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణానికి చెందిన గురుస్వామి దండె రవీందర్ కాలినడకన కాశికి వెళ్లి వచ్చిన సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు కరీంనగర్‌లోని షిరిడి స్థాయి భక్త భజన మండలి అధ్యక్షులు నలుమాచు చంద్రశేఖర్, నర్సింగరావు ఆద్వర్యంలో అయనను ఘనంగా సన్మానించారు. భగవత్ సంకల్పం అందరిమీద ఉండాలని కోరుతూ ప్రజా శ్రేయస్సు కోసం సుమారు 1400 కి.మీ.లు పాదయాత్ర చేయడం అది భక్తితోనే సాద్యమైందని పలువురు అన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## కొనసాగుతున్న వీఓఏల నిరవధిక సమ్మె

బెజ్జూర్ ,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండల కేంద్రంలోని ఐకేపి కార్యాలయంలో శనివారం ఐకేపీ వీఓఏలు ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపారు. వీరు చేస్తున్న నిరసన 6వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారి డిమండ్లు నెరవేరేవరకు సమ్మెను కొనసాగించనున్నట్లు వారు తెలిపారు. ఈ సమ్మెలో ఐకేపి వీఓఏల గౌరవ అధ్యక్షుడు తొర్రెం శ్యామ్ సుందర్, మండల అధ్యక్షులు గోరెంట్ల విజయ్‌కుమార్, వీఓఏలు విలాస్, కేశవ్,సుజాత,శంకర్, సంతోష్,దేవాజీ, పార్వతి, జయసుధ,మధుసూదన్ పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :



గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశాలకు సంబంధించిన పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ శనివారం పేర్కొన్నారు. ఈనెల 23న (ఆదివారం) జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశాలకు సంబంధించిన ప్రవేశ పరీక్ష (విటిజి సెట్-2023)ను నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో 336 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించబడుతుందని విద్యార్థులంతా సంబంధిత వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని హాల్ టికెట్‌లపై ఇచ్చిన సూచనలు పాటిస్తూ పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవాలని సూచించారు.

## తిర్యాణిలో వడగండ్ల వాన భీభత్సం

తిర్యాణి ,ప్రభాతవార్త :



తిర్యాణి మండలంలో శనివారం సాయంత్రం భారీ గాలితో పాటు వడగండ్ల వాన భీభత్సం సృష్టించింది. చెలిమెల,చింతపల్లి, గంభీరావుపేట్, తదితర గ్రామాల్లో అతిపెద్ద వడగండ్లతో పాటు 20 నిమిషాల పాటు ఏకదాటిగా భారీ గాలీవాన రావడంతో పలు ఇండ్లు, చెట్లు నేలమట్టమయ్యాయి. కాగా చింతపెల్లికి చెందిన రవితేజ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ పూర్తిగా నెలమట్టమైంది. విద్యుత్ తీగలు అక్కడక్కడ తెగిపోవడంతో మండలంలో అంధాకారం నెలకొంది. తిర్యాణి ఎస్ఐ చుంచు రమేష్ గ్రామాల్లో పర్యటించి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. అలాగే రెవెన్యూ అధికారులు గాలీవానతో జరిగిన నష్టాన్ని సంఘటనా స్థలాలను సందర్శిస్తు అంచనా వేస్తున్నారు.

# బీజేపీ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు అవస్థలే

**-ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. వెంకట్‌నారాయణ**

**-ఘనంగా సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ 54వ ఆవిర్భావ దినోత్సవ సభ**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



దేశంలో నరేంద్ర మోడీ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. వెంకట్‌నారాయణ అన్నారు. పట్టణంలోని శనివారం సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యాలయం కొమురంభీం భవన్‌లో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. శ్రమకు తగిన ఫలితం రావాలని, ప్రజల మౌలిక సమస్యల పరిష్కారంచబడాలని, ఒక మనిషి మరొక మనిషి దోపిడీ చేయని వ్యవస్థ రావాలని న్యూ డెమోక్రసీ పోరాడుతుందని తెలిపారు. నరేంద్ర మోడీ సబ్కా వికాస్ నినాదం ఒక మాటల గారడి అని అన్నారు. ఈకార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కన్వీనర్ దుర్గం కళావతి, పీడీఎస్‌యూ నాయకులు నిఖిల్ పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

**-ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలో ముస్లిములు రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి నెలవంక దర్శనమివ్వడంతో మసీదుల్లో ఇమాంలు ఈద్‌ను ప్రకటించారు. శనివారం ఉదయం నుంచే జిల్లా కేంద్రంలో రంజాన్ సందడి నెలకొంది. పండుగ సందర్భంగా ముస్లిములు నూతన వస్త్రాలు ధరించి జిల్లా కేంద్రంలోని ఈద్గా మైదానం వద్ద నిర్వహించే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యే జోగురామన్న పండుగ శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీ అధ్యక్షులు సాజిద్‌ఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానిన, నాయకులు యూనుస్ అక్బానీ ఈద్గా వద్దకు చేరుకొని ముస్లిం సోదరులను ఆలింగం చేసుకొని వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

నేరడిగొండ,ప్రభాతవార్త:



మండల కేంద్రంలో రంజాన్ వేడుకలను ముస్లింలు అత్యంత ఘనంగా నిర్వహించారు. శనివారం మండలంలోని వివిధ ఈద్గాల వద్ద ముస్లింలు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా ముస్లిం మత పెద్దలు ఖురాన్‌లోని ప్రవచనాలను బోధించారు. ప్రార్థనలకు హాజరైన ముస్లిం సోదరులు ఒకరినొకరు ప్రేమానురాగాలు పంచుకుంటూ ఆలింగనం చేసుఏకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని బుద్ధికొండ గ్రామానికి చెందిన ఆన్‌రెడ్డి లింగారెడ్డి మరణించారు. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ శనివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట గ్రామస్తులు ఉన్నారు.

## నోటి మాటలకే పరిమితమైన బీఆర్ఎస్ ప్రభుత్వం

**- బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి**


బేల, ప్రభాతవార్త:



బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేవలం నోటి మాటలకే పరిమితమైందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి అన్నారు. ప్రజా సమస్యలపై పోరాటానికి వస్తున్నా... మీ ఆడపడుచుగా కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని సైద్‌పూర్ గ్రామంలో ఆమె విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలు సమస్యలతో కాలం వెల్లదీస్తున్నారన్నారు. ఇకనైనా స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ఆమె వెంట నాయకులు తారు పటేల్, క్రాంతికుమార్, సురేష్, సంతోష్, రాంచందర్, విజయ్ గన్నోజి, సతీష్‌రెడ్డి ఉన్నారు.

## బేలలో ఘనంగా రంజాన్ పండుగ

బేల, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని బేల ఈద్గాలో వివిధ గ్రామాల నుంచి ముస్లిములు పెద్ద సంఖ్యలో ఈద్గాకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చచేశారు. మూలానా అక్బరుద్దీన్ ప్రవచనాలు చేసి నెల రోజుల పాటు ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు ముందుగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పండుగ యొక్క ప్రత్యేకతను వివరించారు. ఈద్–ఉల్–ఫితర్ సమాజ్ అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కళ్యాన్ ప్రమోద్‌రెడ్డి, గంభీర్ ఠాక్రే, అడనేశ్వర ఫౌండేషన్ చైర్మన్ సతీష్ కుమార్, దేవన్న, వివిధ గ్రామాల సర్పంచులు పెద్ద సంఖ్యలో ఈద్గాకు చేరుకొని ముస్లిం సోదరులకు ఆలింగనం చేసుకుంటూ ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. మౌలానా అక్బరుద్దీన్ మాట్లాడుతూ ఇది అమన్ బైచార యొక్క పండుగని హితవు పలికారు.

## అకాల వర్షాలతో రైతులు అయోమయం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో వరకు కేంద్రాల్లో గత 15 రోజుల నుండి రైతున్నలు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రాశులుగా పోశారు. ఇప్పటివరకు కూడా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం వల్ల అకాల వర్షాలతో రైతన్నలు అయోమయానికి గురవుతున్నారు. ఎప్పుడు వర్షాలు పడతాయో తెలియక రైతులు ఇబ్బందులు పాలవుతున్నారు. శనివారం సాయంత్రం ఆకాల వర్షం పడడం వల్ల వరి ధాన్యం తడిసి ముద్దాయింది. వాతావరణ కేంద్రం ఇంకా మూడు రోజులు ఉన్నదని తెలుపడంతో రైతులు ఆందోళన పడుతున్నారు.



## సాఫ్ట్‌బాల్ వేసవి శిక్షణ శిబిరం

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండలంలోని గుత్పాలలో తెలంగాణ క్రీడా ప్రాంగణంలో మే 1 నుంచి 31 వరకు నెల రోజుల పాటు ఉచిత సాఫ్ట్‌బాల్ శిక్షణ తెలంగాణ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ క్యాంపులో పాల్గొని సాఫ్ట్‌బాల్ యొక్క మెలుకువలు నేర్చుకోవాలని తెలిపారు. ఉదయం 6గంటల నుంచి 8గంటల వరకు, సాయంత్రం 4.30గంటల నుంచి 6.30గంటల వరకు కొనసాగుతుందని శిక్షకుడు గస్కంటి గంగాధర్ తెలిపారు. మరిన్ని వివరాలకు 9000565142 సంప్రదించాలని తెలిపారు.

## సీపీఆర్‌పై వైద్య సిబ్బందికి అవగాహన

నేరడిగొండ, ప్రభాతవార్త:




మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీపీఆర్‌పై వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సీపీఆర్ విధానంతో గుండెపోటు, గుండెకు సంబంధించిన వివిధ రకాల సమస్యలతో ప్రాణపాయ స్థితిలో ఉన్న వారికి ప్రథమ చికిత్సచచేసి ఏవిధంగా మనిషిని రక్షించాలో తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఏదైనా ప్రమాదవశాత్తు స్పృహ కోల్పోయి పడిపోయిన, హార్ట్ ఎటాక్ వచ్చినా వెంటనే ఆ వ్యక్తికి పునర్జీవనం ఏ విధంగా చేయాలనే దానిపై డాక్టర్ కిరణ్ వివరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు సద్దాం, మనోహర్, రాజు, సూపర్‌వైజర్లు ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ప్రతి గ్రామంలో ఉండాలి

**- మాల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గడుగు పొచ్చన్న**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ప్రపంచ మేధావి అంబేద్కర్ విగ్రహం ప్రతి గ్రామంలో ఉండాలని మాల సంక్షేమమ సంఘం మండల అధ్యక్షులు గడుగు పొచ్చన్న అన్నారు. తలమడుగు మండలంలోని పల్లి(బి) గ్రామంలో నూతనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పెడుతున్నారు. ఈసందర్భంగా శనివారం మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సందర్శించి ఏర్పాట్ల గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు గడుగు పొచ్చన్న, నిమ్మల గజానంద్, బొండ్ల రమేశ్, భోజనపెల్లి నరసింహులు, భువనగిరి అశోక్ పాల్గొన్నారు.

## ఘనంగా పూలాజీ బాబా వార్షికోత్సవం

నేరడిగొండ, ప్రభాతవ టార్త:

మండలంలోని పటపడితాండ గ్రామంలో పూలాజీ బాబా వార్షికోత్సవం, హనుమాన్ ఆలయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజికి ఎన్ఎంసి గ్రీన్ సిగ్నల్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాల 2023-24 విద్యాసంవత్సరం తరుగుతల ప్రారంభానికి ఎన్ఎంసి గ్రీన్ సిగ్నల్ మెడికల్ అసెస్మెంట్ రేటింగ్ బోర్డు శనివారం ఉత్తర్వులు జారి చేశారు.2023,24 సంవత్సరం తరగతులు ప్రారంభానికి అనుమతితో కళాశాలలో వంద ఎంబిబిఎస్ సీట్ల అందుబాటులోకి రానున్నాయి.ఎన్ఎంసి నిబందనల మేరకు బోధన సిబ్బందిని నియమించడంతో పాటు మౌళిక వసతులను కల్పించాలని స్పష్టం చేసింది.

**- అడ్మిషన్లకు అనుమతిపై జిల్లా ప్రజల తరుపున సింఎం కేసిఆర్‌కు ధన్యవాదలు తెలిపిన మంత్రి కేటిఆర్**

జిల్లాలో మెడికల్ కాలేజిలో ఈ సంవత్సరం అడ్మిషన్లకు అనుమతి లభించిన నేపథ్యంలో సిరిసిల్ల నియోజవర్గ శాసన సభ్యులు కేటిఆర్ జిల్లా ప్రజల తరుపను సిఎం కేసిఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లకు వైద్య కళాశాల ఏర్పాటు చేయాలన్న లక్ష్యంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లకు మెడికల్ కాలేజి కేటాయించడం తో పాటు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారలు అందిస్తున్న జిల్ల ప్రజలు అండగా ఉంటారని అన్నారు.జిల్లా ఆసుపత్రిని 300 పడుకల మేర భారి ఎత్తున విస్తరించడం జరిగిందన్నారు.

## ఈదురు గాలితో కొట్టుకోపోయిన రేకులు...తృట్టిలో తప్పిన ప్రమాదం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల పట్టణంలో శనివారం సాయంత్రం ఈదురు గాలికి కొత్త చెరువుపై ఏర్పాటు చేసిన షెడ్ రేకులు కొట్టుకోపోయింది.వాహనదారులు సమయంలో లేకపోవడంతో ప్రమాదం తృటిలో తప్పడంతో వాహనదారులు ఉపిరి పీలుచు కున్నారు.సుందరీకరణ పనులో భాగంగా ఏర్పాటు



చేసిన మెట్లపై షెడ్ నిర్మాణం నాణ్యత లేకుండ పోవడంతో చిన్న పాటి గాలులకు లేచిపోవడం అధికారులు పర్యవేక్షణ లేకపోవడానికి నిదర్శనం అని అనుకుంటున్నారు.ఇప్పటికైన అధికారులు నాణ్యతతో పనులను పర్యవేక్షిస్తు నిర్మించాలని స్థానికులు,వాహనాదారులు కోరుకుంటున్నాం

## ప్రతీ నెల సహాయం చేయడం గొప్ప విషయం

**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య**

**- నిరుపేద ముస్లిం డయాలసిస్ పేషంట్లకు నీడ పెన్షన్ కార్డ్స్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఏదైనా సంస్థ ఒక్కసారి సహాయం చేస్తుందని, కానీ ప్రతి నెలా ఇలా సహాయం చేయడం ఒక ప్రభుత్వం తప్ప ఎవరూ చేయలేరని, కానీ నీడ స్వచ్ఛంద సంస్థ నిరుపేద డయాలసిస్ పేష ంట్లకు ప్రతి నెల సహాయం చేయడం గొప్ప విషయమని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిరుపేద ముస్లిం



డయాలసిస్ పేషంట్లకు నీడ పెన్షన్ కార్డులను అందజేశారు. ఇందులో భాగంగా గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో పని చేసే ఎండి.దస్తగిరికి క్లబ్ ప్రధాన కార్యదర్శి పూదరి కుమార్ గౌడ్ చేతుల మీదుగా ఆరోగ్యమస్తు పెన్షన్ కార్డును, ఏప్రిల్ నెల పెన్షన్ 521 రూపాయలను నీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ అందించారు. అదేవిధంగా కాకతీయనగర్‌కు చెందిన ఎండి.ఫాతిమా బేగంకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య చేతుల మీదుగా పెన్షన్ కార్డును, ఏప్రిల్ నెల పెన్షన్‌ను అందించారు. రెండు కిడ్నీలో చెడిపోయి డయాలసిస్ మీద జీవిస్తున్న నిరుపేద పేషంట్లకు నీడ ప్రతి సంవత్సరం, నీడ ఆరోగ్య మస్తు పెన్షన్ 521 రూపాయలు అందజేస్తున్న విషయం అందరికీ తెలిసిందేనని, ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి మార్చి వరకు కూడా పెన్షన్ ఇవ్వాలని రమేష్ గౌడ్ ప్రణాళిక తయారు చేసుకొని, ఇందులో భాగంగా వారికి అందజేయడం పట్ల అభినందించారు.

## ముస్లీంలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఫోరం అధ్యక్షులు ఐలయ్య యాదవ్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని అలైబలై చేసుకుని ముస్లీం సోదరులకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముస్లీం సోదర, సోదరీమణులు పవిత్ర రంజాన్ మాసాన్ని ఎంతో నిష్టతో కఠినంగా ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారని పేర్కొన్నారు. క్రమ శిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక రంజాన్ పండుగ అన్నారు. పవిత్రతకు, త్యాగానికి, సోదర భావానికి చిహ్నమైన రంజాన్ పర్వదిన వేడుకల్లో పాల్గొనడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అల్లాహ్ దయతో అందరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని వారు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సామ మనమ్మ, ఢిల్లీ శంకర్, తాజ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

## నూతన ప్రజాస్వామిక విప్లవ సాధన కోసం పోరాడుదాం

**- సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి రాజన్న**

గోదావరిఖని, ప్రభాతవార్త.

అమరులు అందించిన పోరాట పంథాలో నూతన ప్రజాస్వామిక విప్లవ సాధన కోసం పోరాడుదామని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.రాజన్న పిలుపునిచ్చారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆవిర్భావ దినోత్సవాన్ని, ప్రపంచ పీడిత ప్రజల విముక్తి పోరాట యోధుడు లెనిన్ 153వ జయంతి వేడుకలను గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం లెనిన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడీ వ్యవస్థను నిర్మూలించి దాని స్థానంలో, నూతన ప్రజాస్వామిక విప్లవం సాధించకుండా ప్రజలకు భూమి, భుక్తి, విముక్తి అనేది సాధ్యం కానేకాదని చెప్పి, ప్రజల విముక్తి కోసం వీరోచితంగా పోరాడి అసువులు బాసిన అమర వీరయోధుడు లెనిన్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈ.నరేష్, చిలుక శంకర్, ఎం.దుర్గయ్య, కె.మొగిలి, బుచ్చయ్య, వి.సదానందం, కె.లింగమూర్తి తదితరులున్నారు. అదేవిధంగా సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా ఆధ్వర్యంలో లెనిన్ 153వ జయంతి వేడుకలను ఎన్టీపీసీలో నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ రష్యా అక్టోబర్ విప్లవ సారథిగా, మార్క్సిజాన్ని సామ్రాజ్యవాద యుగానికి వర్తింపజేసిన మార్క్సిస్టు మహోపాధ్యాయుడు, కార్మిక ఉద్యమానికి, కమ్యూనిస్ట్ విప్లవోద్యమానికి సైద్ధాంతిక భూమికను జోడించిన మహనీయుడు లెనిన్ అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు తోకల రమేష్, గుమ్మడి వెంకన్న, ఆడేపు శంకర్, కోడిపుంజుల లక్ష్మి, గొల్లపల్లి చంద్రయ్య, మార్త రాములు, కట్ట తేజేశ్వర్, తీగుట్ల రాములు తదితరులున్నారు.

## చలివేంద్రం ప్రారంభం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలో హిమాన్షు ఆసుపత్రి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ వేసవికాలంలో బాటసారుల దాహార్తన్ని తీర్చలానే సేవ భావంతో కూడిన ఏర్పాటు చేసిన హాస్పిట్ యాజమ్యాన్ని అభినందించారు.ఈలాంటి సేవ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఎంతో మంది దాహార్తి తీర్చడానికి ఉపయెగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందర్ బాబు,అగ్గి రాములు,తదితరులు పాల్గొన్నారు.

### పతంజలి అద్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

పతంజలి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం వార్డు మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ ప్రారంభించారు. పతంజలి అధ్వర్యంలో బాటసారులకు దాహర్తి తీర్చడానికి బిగ్‌సి ముందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గుండ్లపల్లి నీరజ,పూర్ణచందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.శనివారం రంజాన్ సందర్భంగా కొత్త దుస్తులు ధరించిఈద్గా,మసీద్‌ల వద్ద మత గురువు అధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ముస్లీ సోదరలు అలయిబలయి చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.టిఎస్‌పిటిడిసి చైర్మన్ గూడురి ప్రవిణ్,జిందం చక్రపాణి,మాన్య రవి,కౌన్సిలర్ దేవదాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



ఇల్లందకుంట మండలంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలోని ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా రంజాన్ వేడుకలను జరుపుకున్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం 'ఖురాన్' అవతరించిన రంజాన్ మాసంను ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించి, ఈ మాసంలో ఉపవాస దీక్షలు, ఆధ్యాత్మిక చింతన, ధానాలు, ధర్మాలు చేపట్టి, నెలవంకతో ప్రారంభమైనా రంజాన్ మాసం మళ్ళీ నెలవంకతో రంజాన్ పండుగతో ముగియడం విశేషం. రంజాన్ పండుగ సందర్భంగా మసీదులలో తరావీహ్ ప్రార్ధనలు చేసి పండుగను జరుపుకున్నారు. పండుగ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

ఎలిగేడు,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం వడ్కాపూర్ గ్రామానికి చెందిన దావర్ల లచ్చమ్మ ఇటీవల అనారోగ్య కారణంగా మృతి చెందడంతో నిరుపేద కుటుంబం కావడంతో సహచరుల ద్వారా సమాచారం తెలుసుకున్న కెసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ 50 కేజీల బియ్యం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు జెట్టి సతీష్,ముదిరాజ్ సంఘం గ్రామశాఖ అధ్యక్షుడు స్వామి,ముదిరాజ్ సంఘం డైరెక్టర్ జట్టి రాజయ్య, జెట్టి వెంకటేష్, బొల్లంతయ్య, రాజయ్యలు పాల్గొన్నారు.

# కాగజ్‌నగర్‌లో భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :** కాగజ్‌నగర్ పట్టణంలో రంజాన్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శుక్రవారం నెలవంక కన్పించడంతో శనివారం రంజాన్ పండుగ ముస్లింలు జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు. పట్టణంలోని ఖదీమ్ ఈద్గా వద్ద ముస్లింలు భారీ సంఖ్యలో చేరుకుని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మత గురువుల ఆధ్వర్యంలో ఖురాన్‌ను బోధించి ప్రార్ధనలు చేయించారు. అనంతరం ఈద్ ఉల్ ఫితర్ నమాజ్‌ను కాగజ్‌నగర్ ఈద్గాలో 9 గంటలకు జామియా మజీద్ ఇమామ్ మౌలానా ఇంతెకాబ్ ఆలం నమాజ్ చదిపించారు. అనంతరం నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి ఒకరికొకరు





ఆలింగనం చేసుకొని అనంతరం రంజాన్ పండుగను పురస్కరించుకుని ఇర్ఫాన్‌నగర్ కాలనీలోని దర్గాలో ముస్లిం సోదరులతో కలిసి పూల చాదర్ సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. రంజాన్ పండుగను సుఖ సంతోషాలతో జరుపు కోవాలని అదే విధంగా నియోజక వర్గ వాసులు సౌదీ అరేబి యాలో ఉన్నారు వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలుపు తున్నారని అన్నారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, కోనేరుచారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు కోనేరు వంశీ, ఈద్గా అధ్యక్షుడు కబీర్ సాబ్రి, కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ సుబాన్,



కౌన్సిలర్లు ఎల్లేష్, సునిల్, కాగజ్‌నగర్ మైనార్టీ అధ్యక్షుడు హబీబ్, బీఆర్ఎస్ నాయకులు వనమాల రాముచ నియా జుద్దీన్ బాబా ,ముస్లీం మత పెద్దలు,తదితరులు పాల్గొన్నారు. పండుగ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పి అచ్చేశ్వర్,కాగజ్‌నగర్ డీఎస్పి కరుణాకర్, సీఐ బుద్దే స్వామి,ఎస్ఐ చంద్రశేఖర్ బందోబస్తు చేపట్టారు.

# ఆనందోత్సాహాలతో రంజాన్ పండుగ వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిది, ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :** నిర్మల్ పట్టణంలోని ఈద్గాం చౌరస్తాలో గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. రంజాన్ పండుగ వేడుకల సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి



అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఈద్గా వద్దకు చేరుకుని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సంద ర్భంగా ముస్లిం సోదరులను, మత పెద్దలను



కలుసుకుంటూ ఆలింగనం చేసుకుని పండుగ శుభా కాంక్షలు తెలిపారు. మంత్రిని కలుసు కోవడానికి ముస్లిం సోదరులు పోటీపడ్డారు. రంజాన్ పండుగ సందర్భంగా చిన్నారులు ప్రత్యేక దస్తుల్లో అందరిని ఆకట్టుకున్నారు. ఈద్గా వద్ద ముస్లిం మత పెద్దలు రంజాన్ పండుగ విశిష్టతను ముస్లిం సోదరులకు వివరించారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులు రంజాన్ పండుగ ముగిసన అనంతరం ఉపవాస దీక్షలను విడిచారు.

## రంజాన్ సందర్భంగా పోలీసుల గట్టిబందోబస్తు..

రంజాన్ పండుగ సందర్భంగా నిర్మల్ జిల్లా ఎస్పీ సీ.హెచ్.ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు నిర్మల్ పట్టణంలోని పలు కూడళ్ల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేశారు. పట్టణంలోని ఈద్గాం చౌరస్తాలోని ఈద్గా వద్ద నిర్మల్ డీఎస్పీ జీవన్‌రెడ్డి



పోలీసు సిబ్బందితో గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు పహారా నిర్వహించారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :



రంజాన్ పండుగను ముస్లీం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద ముస్లీం సోదరులు భారీ సంఖ్యలో చేరుకొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మత గురువుల ఆద్వర్యంలో ఖురాన్‌ను బోధించారు. 30 రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ముగిం చుకొని ఈద్-ఉల్- ఫితర్‌ను జరుపు కున్నారు.



ఒకరికొకరు ఆలింగనం చేసు కుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జడ్పీచైర్మన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కులు ఈద్గా వద్దకు చేరుకుని ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున్, మార్కెట్ కమిటి చైర్మన్ మల్లేష్, బారాసన నాయకులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో భారతీయ జనతా

# పార్టీని బలోపేతం చేయాలి

బెల్లంపల్లి, ప్రభాతవార్త



**మొదటిపేజి తరువాయి :** ఈ సమావేశానికి పార్టీ అసెంబ్లీ నియోజక కన్వీనర్ రాచర్ల సంతోష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా పార్టీ ఇంచార్జి పల్లె గంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మునిమంద రమేష్, ట్రైన్ ప్రెసిడెంట్ కోడి రమేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలోని శక్తి కేంద్రాల ఇంచార్జిలు వాటి బూత్ స్థాయిలో బిజేపి పార్టీని బలోపేతం చేయాలని వచ్చే ఎన్నికలకు కార్యకర్తలను సన్నద్ధం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. పార్టీ కట్టుబాట్లు నియమ నిబంధనల ప్రకారం పని చేసి పార్టీని పోలింగ్ బూత్ స్థాయిలో బలోపేతం చేయాలని కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల బిజేపి నాయకులకు, శక్తి కేంద్రాల ఇంచార్జీలకు దిశా నిర్ధేశం చేశారు. ఈ సమావేశంలో బిజేపి పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ మల్లికార్జున్, కో కన్వీనర్ వెంకటేశ్వర్ గౌడ్, నాయకులు కొయ్యల ఏమాజీ, పుల్లం తిరుపతి, కోయిల్నార్ గోవర్ధన్, రెవెళ్ళి రాజలింగు, రాజు లాల్ యాదవ్, మాసురజిని, మల్లేష్, బి. కేశవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఈదుల్ ఫితర్ (రంజాన్) పర్వదినాన్ని శనివారం రోజు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఈద్గా ప్రాంగణంలో ముస్లిం సోదరులు ఆనందోత్సాహాలతో పండుగను ఘనంగా ఆచరించారు. రంజాన్ పండుగ ప్రాముఖ్యతనఉ గురించి మత గురువులు వివరించారు. కఠోర ఉపవాస దీక్షలు ముగిసిన అనంతరం రంజాన్ వేడుక మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. మహ్మద్ ప్రవక్త బోధించిన అంశాలను మతపెద్దలు ఉపదేశించారు. ప్రత్యేక వస్త్రాధారణ, సాంప్రదాయ దస్తువులతో ముస్లిం సోదరులు సందడి చేశారు. ఈ సందర్భంగా ఈద్గా, మసీదుల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం వయస్సు, కుల, మత, తారతమ్యం లేకుండా ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హిందూ బంధువులు వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సీఐ వినోద్, ఎస్సై సాయికిరణ్ ఈద్గా, మసీదుల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు.

## నేడు వరికొనుగోలు కేంద్రాన్ని

# ప్రారంభించనున్న ఎమ్మెల్యే

ముధోల్, ప్రభాతవార్త :

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బిద్రెల్లి హెడ్‌క్వార్టర్స్ ముధోల్ ఆధ్వర్యంలో వడ్తాల్‌లో ఆదివారం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించ నున్నట్లు పిఎసిఎస్ చైర్మెన్ వెంకేష్ గౌడ్ తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి వస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రారంబోత్సవంలో జడ్పిటిసి, మండల పరిషత్ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఫ్యాక్స్ డైరెక్టర్లు, సంఘ సభ్యులు, రైతులు హాజరుకావాలని కోరారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో రంజాన్ పండుగ సందర్భంగా డాక్టర్ జహీర్ తన స్వగృహంలో విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ గొడం నగేష్, జడ్పీటీసీ అనిల్ జాదవ్‌లు పాల్గొని తమ అతిథ్యాన్ని స్వీకరించారు. అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, ఉపాధ్యక్షులు రాజేశ్వర్, ఎంపీటీసీ పండరి, మాజీ ఎంపీటీసీ మద్దెల నారాయణ, గాదె శంకర్, ఆడెపు రమేశ్ పాల్గొన్నారు.

## ఈనెల 25న

# మెగా జాబ్ మేళా

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఈనెల 25న మెగా జాబ్ మేళాను నిర్వమిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పట్టణంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వహించే ఈ జాబ్ మేళాను జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాలో 40కి పైగా ప్రైవేట్ కంపెనీల్లో సుమారు 3500 మందితో ఖాళీలను భర్తీ చేయాలన్నట్లు తెలిపారు. ఆసక్తి,అర్హత గల అభ్యర్థులు తమ విద్యార్హత ధృవపత్రాల జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని పేర్కొన్నారు.